ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే..అంధకారమే..



బోడుప్పల్‌లోనిర్వహించిన సీనియర్ సిటీజన్స్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, ప్రక్కన జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, సీనియర్ సిటిజన్స్ తదితరులు

- అభివృద్ధి చేశాం...ఆశీర్వదించండి
- కాంగ్రెస్ హామీలకు గ్యారంటీ లేదు
- అన్ని వర్గాల సంక్షేమం కేసీఆర్‌కే సాధ్యం
- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ /బోడుప్పల్/ పీర్జాదిగూడ / ఘట్‌కేసర్, నవంబరు18: తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో బోడుప్పల్‌లో శనివారం జరిగిన సీనియర్ సిటీజన్స్ ఆత్మీయ సమ్మేళనం, పీర్జాదిగూడలో జరిగిన ఆటో,క్యాబ్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ, నారపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని, ఆరు గ్యారంటీలకు ఎలాంటి గ్యారంటీలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకే వస్తే అంధకారమేనన్నారు. కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అప్పచెప్పితే పూర్తిగా విఫలమైందన్నారు. కరెంట్ లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేసిన ఆసరా ఫించన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, దళితబంధు లాంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.అభివృద్ధి చేసి చూపి, మరోమారు అధికారం ఇవ్వాలని కోరారు. బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపానని తెలిపారు. బోడుప్పల్ సీనియర్ సిటీజన్స్ భవన్‌లో వినూత్న మార్పులు తీసుకువస్తానని, దత్తత తీసుకుని అన్నీ ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ దర్గా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనన్నారు.బోడుప్పల్ నేడు రాష్ట్రంలో అగ్రగామి కార్పొరేషన్‌గా ఎదిగిందన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం లో 1వ డివిజన్ నుంచి వివిధ పార్టీలకు చెందిన యాభై మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి మల్లారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, బోడుప్పల్ బీఆర్ఎస్ మంద సంజీవ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ, కార్పొరేటర్లు సింగి రెడ్డి పద్మారెడ్డి, సుమన్‌నాయక్,సీనియర్ సిటీజన్స్ అధ్య క్షుడు సాయిబాబా, నాయకులు బొమ్మక్ విశ్వనాథ్, శేఖ ర్‌రెడ్డి, జంగారెడ్డి, చక్రపాణిగౌడ్, చిన్నింగల కుమార్, మీసాల యాదగిరి, కుమార్, శ్రీనివాస్‌గుప్త, బందారం నగేశ్, యువనాయకులు మనోహర్‌రెడ్డి, కీర్తన్‌రెడ్డి, ఉప్పరివిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో భారీ ర్యాలీ

మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం ఆటో, క్యాబ్ డ్రైవర్ల యూనియన్ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి మేయర్ జక్కా వెంకట్‌రెడి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్‌గౌడ్, గ్రంథాల చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, చామకూర భద్రారెడ్డి, ప్రీతిరెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మేడిపల్లి ఏవీ ప్రైడ్ గ్రౌండ్ నుంచి సుమారు 300 వందల ఆటో, క్యాబ్‌లతో ప్రారంభించిన ర్యాలీ బోడుప్పల్ కమాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో హరిశంకర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, సుభాష్‌నాయక్, బచ్చురాజు,కౌడె పోచయ్య, నవీన్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, రవీందర్, ఈశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, ఆటో, క్యాబ్ యుఊనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నారపల్లిలో ప్రజాశీర్వాద సభ

పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సభలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు.ప్రజలు ఆశించిన విధంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వైకుంఠధామాలను ఏర్పాటు చేశామన్నారు. బస్తీ దవాఖానలు, మినీ ఫంక్షన్ హాల్ తదితర సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. మరోమారు అధికారం ఇవ్వాలని, ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నేత జంగిడి శ్రీనివాస్

## మంత్రికి యాదవులు,మాదిగల మద్దతు

ఘట్‌కేసర్/ఘట్‌కేసర్ రూరల్: యాదవులు, దళితుల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ,దళిత బంధు చేపట్టి ఆర్థిక సాయం చేశారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిధి చౌదరిగూడ పంచాయతీ మక్త గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులతో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా ఘట్‌కేసర్‌లో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మీసాల మల్లేశ్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ మద్దతును మంత్రి మల్లారెడ్డికి తెలుపుతున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవులకు గొర్రెలను పంపిణీ చేయడంతో పాటు అన్ని కులాలకు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. సాధ్యం కాని హామీలతో అధికారంలోకి రావాలనే కాంగ్రెస్ ఆశలు అడియాశలు కాక తప్పదన్నారు.చౌదరిగూడలో కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగం యాదవ్, పంచాయతీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఘట్‌కేసర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాంచందర్,బాలయ్య,మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు, సర్పంచ్‌లు శివకుమార్,యాదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



పీర్జాదిగూడలో నిర్వహించిన ఆటో, క్యాబ్ డ్రైవర్ల భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్‌గౌడ్ తదితరులు



పలు పార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి, పక్కన మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ తదితరులు




ఘట్‌కేసర్‌లో మంత్రి మల్లారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న ఎమ్మార్పీఎస్ మేడ్చల్ నియోజక వర్గం నాయకులు



చౌదరిగూడ పంచాయతీ మక్తాలో జరిగిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కొర్రెముల గ్రామ కాంగ్రెస్, యాదవ సంఘం నాయకులు



శామీర్‌పేట మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి కోడలు చామకూర శాలినిరెడ్డి, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, అధ్యక్షుడు సుదర్శన్.





పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, బీఆర్ఎస్ నేతలు



ఇస్త్రీ చేస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న చామకూర మహేందర్‌రెడ్డి



కీసరలో మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీ బెలిదె రమేశ్‌గుప్త, బీఆర్ఎస్ నేతలు